విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 18.06.2017.

## ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బందికి యోగా క్లాస్‌లు

ది.21.06.2017వ తేది ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ది.18.06.2017వ తేది నుంది నాలుగు రోజుల పాటు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారి ఆదేశాలమేరకు నగర పోలీస్ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ గ్రౌండ్‌నందు గురుకృప ఎంటర్‌ప్రైజెస్ వారిచే యోగా క్లాస్‌ను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నగరంలో పనిచేయుచున్న పోలీస్ సిబ్బంది ఈ యోగా క్లాస్ నందు హజరైనారు.

పోలీసులు శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా సిబ్బంది డ్యూటీలతో సతమతమై అనారోగ్యాల పాలౌతున్నారు కావున పోలీసులు పరిపూర్ణ ఆరోగ్యం కావాలంటే ప్రతి రోజు యోగా, శ్వాసక్రమబద్దీకరణవల్ల ఏకలయ స్థితిని సాధించవచ్చని, ఆధ్యాత్మిక, లౌకిక విజ్ఞానాన్ని అందిస్తూ యోగా, ధ్యానం, పరస్పర సంభాషణలతో దివ్యానుభూతుల్ని చేకూరుస్తుంది అని వయస్సు, లింగబేధం, ఆర్ధిక సాంఘిక స్థాయిలకు అతీతంగా ఈ యోగా సాధనద్వారా సాధించవచ్చని సిబ్బందికి తెలియ జేయడమైనది.

ఈ యోగా క్లాస్ నందు గురుకృప ఎంటర్‌ప్రైజెస్ వారైన శ్రీ శ్రీనివాస రాజుగారు, శ్రీ రత్నశ్రీనివాస సత్యానందం గారు, శ్రీ రామకృష్ణ గారు మరియు సాయుదదళ ఏ.సి.పి కె.కోటేశ్వరరావు గారు, ఆరైలు అజంతుల్లా గారు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---xx---